## మీకు తెలుసా?

# వాస్తు నియమాలు

- నిత్యానంద్.

ఇల్లు కొనేటప్పుడుగాని, స్థలము కొనేటప్పుడుగాని వాస్తు ఎందుకు చూస్తారు? చాలా నియమాలు మన సౌకర్యం కోసమే! ఉదాహరణకు పడకగది చక్కగా గాలి వచ్చేటట్లు, హాలు వెలుతురు బాగ వచ్చేటట్లు, పెద్దచెట్లు ఇంటికి వెనుకగా (పెరడునందు) ఉండేటట్లు ఏర్పరచుకోవడం వల్ల మనకు ఎంతో అనుకూలంగా ఉంటుంది. అలాగే వంటగది, భోజనాలగది దగ్గరగా ఉండడం ఎంతో సదుపాయంగా ఉంటుంది. అయితే భారతదేశంలో ఋతుపవనాల దిశను బట్టి పడకగదికి అనువైన స్థలమును నిర్ణయించడం జరుగుతుంది. అదే నియమాలు అమెరికాలో సరిపోతాయా అంటే అన్నీ సరిపోవనే చెప్పవచ్చు. భారతదేశంలో అక్కడి ఋతుపవనాలను, హిమాలయాల దిశను బట్టి, తూర్పున ఉన్న బంగాళాఖాతము, పడమరన ఉన్న అరేబియా మహాసముద్రము, దక్షిణాన ఉన్న హిందూమహా సముద్రము మొదలైన వాటిని బట్టి మనకు ఏర్పరచిన నియమాలు క్లుప్తంగా తెలుసుకుందాం!

**ఇవి వాస్తు శాస్త్రమునకు సంబంధించిన ప్రాథమిక సూత్రములు మాత్రమే!**
**ఇదే వాస్తు శాస్త్రమునకు ప్రమాణము కాదని గ్రహించమని మనవి.**




పటములో చూపినట్లు నాలుగు దిక్కులు తూర్పు, పడమర, ఉత్తరము, దక్షిణము. నాలుగు మూలలు ఈశాన్యము, ఆగ్నేయము, నైరుతి, వాయువ్యము. ఇంటికి స్థలము ఎంచుకునేటప్పుడు, ఇంటిని కట్టేటప్పుడు, ఇంటిలో సామాను అమర్చుకునేటప్పుడు అనుసరించవలసిన వాస్తు నియమాలను తెలుసుకునే ప్రయత్నం చేద్దాం!

| | | |
|---|---|---|
| **వాయువ్యం**<br>పిల్లల పడకగది<br>(Children bed room)<br>అతిధి పడకగది<br>(Guest bed room),<br>వస్తువులు భద్రపరచు గది<br>(Store room) | **ఉత్తరం**<br>హాలు (Living room) | **ఈశాన్యం**<br>నీరు నిలువచేసుకునే కుండీ (Sump)<br>బావి (Well)<br>పూజ గది (Prayer hall)<br>ధనాగారం (Treasury) |
| **పడమర**<br>భోజనాలగది<br>(Dining room)<br>చదువుకునే గది<br>(Study room)<br>లెట్రిన్స్<br>మెట్లు | | **తూర్పు**<br>హాలు (Living room)<br>స్నానాల గది (Bath room) |
| **నైరుతి**<br>లెట్రిన్స్<br>యజమాని పడకగది<br>(Master bedroom)<br>సామాను భద్రపరచుగది.<br>ఆయుధాగారము<br>ఓవర్‌హెడ్ టాంక్ | **దక్షిణం**<br>లెట్రిన్స్<br>ఓవర్‌హెడ్ టాంక్<br>మెట్లు | **ఆగ్నేయం**<br>వంటగది (Kitchen)<br>సామాను భద్రపరచుగది. |

- తూర్పు వైపు పడమర కంటే పల్లముగా ఉండాలి.
- ఉత్తరం వైపు దక్షిణము కంటే పల్లముగా ఉండాలి.
- ఈశాన్యం వైపు నైరుతి కంటే పల్లముగా ఉండాలి.
- తూర్పు, ఈశాన్యం, ఉత్తరం దిశలలో ఎక్కువ బరువులను ఉంచరాదు.
- పడమర, నైరుతి, దక్షిణం దిశలలో ఎక్కువ బరువులను ఉంచడం శుభం.
- ఉత్తరం, ఈశాన్యం, తూర్పు దిశలలో కలుపుకోవడం శ్రేయస్కరం.
- నిర్మాణం మొదట నైరుతి దిశలో మొదలుపెట్టి, క్రమంగా ఆగ్నేయం, వాయువ్యం దిశగా ఈశాన్యము వైపు కొనసాగించాలి.
- తూర్పు, ఈశాన్యం, ఉత్తరము వైపు వరుసగా పడమర, నైరుతి, దక్షిణం కంటే ఎక్కువ ఖాళీ స్థలము ఉంచడం శ్రేయస్కరం.

*** *** ***